

బోట్లలో ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

బోట్లు మరమ్మతులు చేసే సమయంలో యజమానులు ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని కాకినాడ డిఎస్‌పి పి. మురళీకృష్ణ బోటు యజమానులకు సూచించారు. మత్స్యకార బోట్లు అగ్ని ప్రమాదాల సంభవించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఫిషింగ్ బోర్ట్ యజమానులతో శుక్రవారం మత్స్య శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి బోట్ల యజమానులతో డిఎస్‌పి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ మధ్యకాలంలో బోటు ప్రమాదాలు కేవలం అజాగ్రత్త కారణంగానే జరుగుతున్నాయని ఎటువంటి సంఘ విద్రోహ శక్తుల కారణంగా ప్రమాదాలు జరగటం లేదని గుర్తించామన్నారు. యజమానులు ప్రత్యేక జాగ్రత్తలు వహిస్తూ పాత బోట్లను మరమ్మతులు చేయాలన్నారు. కార్యక్రమంలో సాలిపేట అగ్నిమాపక శాఖ అధికారి ఏసుబాబు, పోర్ట్ సిఐలు, మత్స్యశాఖ అధికారులు శ్రావణి కుమారి, బోట్లు యజమానుల సంఘం అధ్యక్షులు వి వీరబాబు పాల్గొన్నారు.

జీఓ నెం1 రద్దు చేయాలి

- కలెక్టరేట్ వద్ద సిపిఎం ధర్నా
- ప్రదర్శనలు, సభలపై నిషేధం ఎత్తివేయాలి
- వామపక్షాల సంఘీభావం
- జగన్ పాదయాత్ర రోడ్ల మీద చేయలేదా అని ప్రశ్న
- భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులు కాపాడాలని డిమాండ్



కలెక్టరేట్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ

రోడ్లపై ప్రదర్శనలు, సభలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెం 1 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వామపక్ష పార్టీల నాయకులు ఈ నిరసనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జి, జి. బేబీరాణి, న్యూ డెమోక్రసీ నాయ కులు జె.వెంకటేశ్వర్లు, లిబరేషన్ నాయకులు ఏగుపాటి అర్జునరావు, పెన్షనర్ల సంఘం నేత కె. సత్తిరాజు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెం1 పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపా లాంటి చట్టాల ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిరసనలపై ఉక్కుపాదం మోపుతుందని విమర్శించారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు జగన్ పాదయాత్ర రోడ్ల మీద కాకుండా ఎక్కడ చేసారో చెబితే బావుంటుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పెద్దల ప్రదర్శనలు, సభలు రోడ్లపై జరగడం లేదా అని ప్రశ్నించారు. చరిత్ర లో నియంతలకు స్థానం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమాల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రజలు సరైన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. తక్షణమే జిఒ నెం 1 రద్దు చేయా లని, భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులు, నిరసన, ఆందోళన హక్కు కాపాడాలన్నారు. లేని పక్షంలో విస్తృత స్థాయిలో రాజ్యాంగ హక్కుల రక్షణ ఉద్యమం సాగుతుందన్నారు. కార్యక్రమంలో లిబరేషన్ నాయకులు ధనబాబు, సిపిఎం నాయకులు చంద్రమళ్ల పద్మ, మలక వెంకట రమణ, నల్ల ఈశ్వరి, జి. అప్పారెడ్డి, వల్లు రాజు బాబు, మేడిశెట్టి వెంకట రమణ, టి.రాజా, ఎం.గంగసూరిబాబు, జె. శ్రీనివాస్, వి.చంద్రరావు, డి.నాగేశ్వరరావు, పలివెల వీరబాబు, డి.సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, రాణి, సత్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


ఏలేశ్వరంలో జిఒ నెం.1 ప్రతులను దహనం చేస్తున్న సిపిఐ ఎంఎల్ నాయకులు

జీవో కాపీల దహనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ వన్ బిల్ ప్రతులను స్థానిక వినోద్ మిత్రానగర్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ర్యాలీలు సభలు నియంత్రిస్తు తెచ్చిన జీవో ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. జీవో అధికార పార్టీకి అనుకూలంగా ఉందని, ప్రతిపక్షాలు గొంతు నొక్కేందుకే ఈ చీకటి జీవోను తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో కందుల ప్రసాద్, పల్ల శ్రీను, గుమ్మడి పాదాలమ్మ, కందుల వరలక్ష్మి, పిల్లకాంతం శిడగం సత్యవతి, పందిరి లక్ష్మి, పల్లిబోయిన రామలక్ష్మి తదితరులు ఉన్నారు.

ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి


సివిల్ సప్లయి డిఎంకు వినతిపత్రం సమర్పిస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ

కాజులూరు మండలంతో పాటు జిల్లాలో అన్ని మండలాల్లో ఉన్నటువంటి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలోకౌలు రైతు సంఘం నాయకులు సివిల్ సప్లయిస్ డిఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడుతూ కాజులూరు మండలంలో ఐదు పంచాయతీల పరిధిలో సుమారు మూడువేల బస్తాలు ట్రాక్టర్‌పై మిల్లు వద్దకు చేరేందుకు వారం రోజుల నుంచి పరిమిషన్ కోసం ఎదురుచూపులు చూస్తున్నాయన్నారు. వాటితో పాటు ధాన్యం రాశులుగా కళ్లాల్లో మరో 3వేల బస్తాలు పైబడి ఉన్నాయని ఆ ధాన్యం అమ్మడానికి రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళితే మండలానికి ఇచ్చే టార్గెట్ పూర్తయిపోయిందని ఇంకా కొనడానికి ప్రభుత్వం అనుమతి రావాల్సి ఉందని రైతు భరోసా కేంద్రాల వద్ద అంటున్నారని ఇలా అయితే ధాన్యం ఎక్కడ అమ్మాలని డిఎంను అడిగారు. అలాగే ధాన్యం బస్తాలు ట్రాక్టర్ పై ఉండటం వల్ల అద్దె చెల్లించాలని ట్రాక్టర్ యజమానులు రైతులను ఒత్తిడి చేస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో మార్చురి చేసేటప్పుడు 15 లేదా 17 శాతం వచ్చినప్పటికీ మిల్లుల వద్ద 20 శాతం మార్చురీ వచ్చిందని బస్తాకు మూడు నుంచి ఐదు కేజీల వరకు కోత కోస్తున్నారని రైతులు ధాన్యం దోపిడీ చేస్తున్నారని రాజబాబు డిఎం దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై డిఎం స్పందిస్తూ ఇటువంటి సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని దీనికి పరిష్కారం కనుక్కుంటామని అన్నారు. వెంటనే కాజులూరు ఎఒ, రైతు భరోసా కేంద్రాలకు ఫోన్ చేసి మాట్లాడారు. టార్గెట్‌కు ఇంకా ఎనిమిది వందల క్వింటాలు కొనవలసి ఉందని టార్గెట్ అయిపోయిన సరే మిగతా ధాన్యం కొనుగోలు చేస్తామని వారు చెప్పారు. ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి నరసింహమూర్తి, జక్కి శ్రీనివాసు డిఎం కలిసిన వారిలో ఉన్నారు.



ధర్నా చేస్తున్న నిరుద్యోగ సాధన సమితి, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

అన్ని రంగాల్లోనూ యువత రాణించాలి


క్రీడావందనం స్వీకరిస్తున్న ఎంపి గీత, సాంకేతిక విద్య డైరెక్టర్ నాగరాణి, అధికారులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

అన్ని రంగాల్లో యువత రాణించాలని ఎంపి వంగా గీత విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2023 (ఐపీఎస్జీఎం)ను ముఖ్య అతిథిగా ఎంపి గీత జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. రాష్ట్ర సాంకేతిక విద్య డైరెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల నుంచి 27 పాలిటెక్నిక్ కళాశాలల నుంచి 1200 మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొంటున్నా రన్నారు. బాలురకు, బాలికలకు వేర్వేరుగా వసతి ఏర్పాటు చేశామని, జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ముందుగా విద్యార్థులు కళాశాలల వారీగా ముఖ్యఅతిథులకు గౌరవ వందనం సమర్పించారు. క్రీడాజ్యోతిని వెలిగించిన అనం తరం బెలూన్లను గాలిలోకి ఎగరవేసి పోటీలను ప్రారంభించారు. ఎంపీ వంగా గీత వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. కార్యక్రమంలో సాంకేతిక విద్య ఆర్‌జెడి జె సత్యనారాయణ, జీపీటీ ప్రిన్సిపల్ టి.వి. రాజశేఖర్, ఏపీటీ ప్రిన్సిపల్ నల్లి జనార్ధనరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.డి. కమల్ బాషా పాల్గొన్నారు.

నియామక పత్రాల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వాలంటీర్ల పోస్టుల భర్తీ లో భాగంగా కొత్తగా నియమితులైన 8 మంది వాలంటీర్లకు శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతి రాణి, మున్సిపల్ కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ పాల్గొన్నారు.

పోలీస్ నిరుద్యోగ అభ్యర్థులకు...

వయోపరిమితి 5 ఏళ్లు పెంచాలి

ప్రజాశక్తి - కాకినాడ

నిరుద్యోగ సాధన సమితి-ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్ పోస్టుల భర్తీ కోసం విడుదల చేసిన నోటిఫికేషన్లు అభ్యర్థులకు వయోపరిమితి ఐదు సంవత్సరాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కాకినాడ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా నిరుద్యోగులు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు టి.రాజా, రాజ్ కోట్ సంయుక్తంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 8500 పోస్టుల్ని ప్రతి సంవత్సరం భర్తీ చేస్తామని చెప్పి గత నాలుగు సంవత్సరాలుగా పోలీస్ శాఖలో ఎటువంటి పోస్టులు భర్తీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్ల క్ష్యంగా వ్యవహరించిందన్నారు. నాలుగేళ్ల తర్వాత రాష్ట్ర పోలీస్ శాఖలో 6100 పోస్టులు నామమాత్రంగా భర్తీ చేయడం కోసం తీసినటువంటి నోటిఫికేషన్లకి ఇప్పటికే పోలీస్ ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న అనేకమంది నిరు ద్యోగ అభ్యర్థులకు నోటిఫికేషన్‌లో పెట్టినటువంటి వయస్సు సరిపోక పోవడంతో గత నాలుగేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ పట్టణాల్లో ఉండి కోచింగ్ తీసుకుంటున్న టువంటి అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయార న్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేక పోయినా ఇప్పుడు ఉన్నటువంటి అవకాశానికి వయోపరిమిత వయసు 5 సంవత్సరాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి ఎం గంగా సూరిబాబు జిల్లా కమిటీ సభ్యులు పి శివ మాధవ్, నిరుద్యోగ అభ్యర్థులు అనిల్ కుమార్, శ్రీరాములు, ఏసుబాబు, గణేష, రవీంద్రబాబు, ప్రసాద్, గోవిందరాజులు, రాము, మణి రాజు పాల్గొన్నారు.

అతి వేగం ప్రాణాంతకం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్


అతి వేగం ప్రాణాలు తీస్తుందని, యువత వేగంతో వాహనం నడపకుండా కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని కాకినాడ ట్రాఫిక్ డి.ఎస్.పి ఎం వెంకటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం కాకినాడ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ సీఐ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించిన అవగా హన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి వాహనాలు నడపాలని, విద్యార్థు లకు డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తు చేసే విధా నాన్ని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులు గిట్ట పరిస్థితుల్లోనూ వాహనాలు ఉండాలని, మైనర్లకు ఎటువంటి ప్రమాదాలు జరిగినా వాహన యజమానులే బాధ్యత వహించాల న్నారు.

విద్యార్థుల ప్రవర్తనపై నిఘా అవసరం

ప్రజాశక్తి ఏలేశ్వరం

కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల ప్రవర్తన పై నిఘా ఉంచాలని ప్రతిపాడు సిఐ కె కిషోర్ బాబు పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల కళాశా లల నిర్వాహకులు, ప్రిన్సిపాల్ శుక్ర వారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, డ్రగ్స్ అవేర్నెస్, యాంటీ ర్యాగింగ్ అంశాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. కళాశాల విద్యార్థులు రాగింగ్‌లకు పాల్పడ కుండా చట్టాలపై సూచనలు ఇవ్వాలని, మానసి కంగా ఇబ్బంది పడుతున్న విద్యార్థులను గుర్తించి వారికి ఆత్మ విశ్వాసం పెంపొందించా లన్నారు. విద్యార్థులు ప్రవర్తన పై నిఘా ఉంచాలని సూచనలు ఇవ్వాలన్నారు.

వృద్ధుల కోసమే పింఛన్ల పెంపు


పింఛన్లు అందజేస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

ప్రజాశక్తి - కాజులూరు

వృద్ధుల ఇబ్బందులు తొలగించేందుకు పింఛన్లు పెంపుదల చేసినట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ సమాచార శాఖ సినీమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని గొల్లపాలెం లో నూతనంగా మంజూరైన 324 పింఛన్లను పెంచిన పింఛన్లను ఎంపీడీవో ఇందిరాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వృద్ధులకు, కళాకారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ విధంగా పింఛన్లను ఇవ్వడం లేదని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గత పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు పథకాలు తోబాటు అదనంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పల్లిపాలెం గ్రామంలో చింతపల్లి రజిని అనే వాలంటీర్ సూర్యోదయానికి ముందే పింఛన్లు అందజేస్తోందని సేవ వృక్పథానికి ఆమె నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు వనము వెంకట సుబ్బా రావు ఎంపీపీ మాత భారతి మురళి మండల పరిషత్తు ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి వెంకటరమణ రేకాడి విజయ ఫణీంద్ర మండల బీసీ సెల్ కన్వీనర్ గుబ్బల ఏసు రాజు రామచంద్రపురం మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు సోమరాజు పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు సహకార సంఘాల అధ్యక్షులు పించిన్దారులు పాల్గొన్నారు. **కరప** మండల ప్రజా పరిషత్ సమావేశంలో ఎంపీపీ పెంకె శ్రీ లక్ష్మీ సత్తిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ కన్నబాబు జడ్‌పిటిసి వై సుబ్బారావు నూతన పింఛన్లు పంపిణీ చేశారు. ఎంఎల్ఎ కన్నబాబు మాట్లాడుతూ మండలంలో 11524 నూతనంగా మంజూరైన 357 పెన్షన్లు మొత్తం పంపిణీ చేస్తున్నామ న్నారు. మూడు కోట్ల రూ.14 లక్షల 38 వేల లబ్ధిదారులకు ప్రతి నెల పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ నాయకుడు చింత ఈశ్వరరావు, గ్రామ సర్పంచులు సాదె ఆశాజ్యోతి, సవిలే నీలిమ గోపి సత్యవేణి వాసిరెడ్డి ఏసుబాబు, కే మంగాదేవి వి శ్రీనివాసరావు వి రామారావు వి రాఘవులు ఇన్చార్జ్ ఎంపిడిఓ భీమశంకర్ కార్యదర్శులు ఎంపీటీసీలు పాల్గొన్నారు


నూతన పింఛన్లు అందజేస్తున్న ఎంఎల్ఎ కన్నబాబు ఎంపిపి, జడ్‌పిటిసి

ఘనంగా బ్లడ్ బ్యాంక్ వార్షికోత్సవం



జంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ శాఖ డిడి మయూరి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం బ్యాంకు కాలనీ శివారులో ఉన్న రోటరీ బ్లడ్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవ సభలో రక్తదాన శిబిరాల నిర్వాహ కులు, రక్తదాతలను జిల్లా కలెక్టర్ కత్తికా శుక్లా ఘనంగా సన్మానించారు. శుక్రవారం సాయంత్రం బ్లడ్ బ్యాంక్ కేంద్రంలో బ్లడ్ సెంటర్ శాశ్వత అధ్యక్షుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త మట్టే సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ బ్లడ్ బ్యాంకులు ద్వారా అందిస్తున్న సేవలను కొనియాడారు. ప్రథమ వార్షికోత్సవ సభలో కృతికా శుక్లా చేతుల మీదుగా రోటరీ క్లబ్ అందించిన కుట్టు మిషన్లు మహిళలకు పంపిణీ చేశారు.అలాగే విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్‌లను, బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో రోటరీ గవర్నర్ డాక్టర్ ఎస్‌విఎస్ రావు, పూర్వ గవర్నర్ డివిఆర్ పూషా,రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ వై డి రామారావు,బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కామరాజు,కె ఎస్ఆర్‌కె చౌదరి, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తుమ్మల దొరబాబు, పిఎస్ఎన్‌మూర్తి, మట్టే శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులకు కృషి

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. శుక్రవారం ఆమె పట్టణంలోని హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అత్యవ సరంగా గుర్తించిన అభివృద్ధి పనులను నాడునేడు పథకం ద్వారా మంజూరు చేస్తామన్నారు. హాస్టళ్లలో తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు, వంటగది, భోజనం నాణ్యత, భవనాల పరిస్థి, 8 వ తరగతి విద్యార్థులకు అందించిన ట్యాబ్‌ల వినియోగం పరిశీలించారు. విద్యా ర్థులు అడిగిన విధంగా టీవీ, ఆర్వో ప్లాంట్, ఇన్వర్టర్‌లను జనరల్ ఫండ్స్ నిధులతో సమకూరుస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగ లక్ష్మీదేవి, బీసీ సంక్షేమ అధికారి కె.మయూరి, మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర, తహశీల్దార్ ఇ. జితేంద్ర, ఇఇ లక్ష్మణ రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక శిక్షణ

- బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మయూరి

ప్రజాశక్తి - పెద్దాపురం

కాకినాడ జిల్లా పరిధిలో ఉన్న 40 వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల విద్యాభివద్ధిని దష్టిలో పెట్టుకుని మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక ఉపాధ్యాయులను నియమిస్తున్నామని బీసీ సంక్షేమ శాఖ కాకినాడ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కె.మయూరి అన్నారు.శుక్రవారం స్థానిక రామారావు పేట లోని బీసీ బాలికల సంక్షేమ వసతిగృహం ఆమె సందర్శించి వసతిగృహం స్థితిగతులను పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న 40 బీసీ హాస్టళ్లలో ప్రీ మెట్రిక్ 1300 మంది విద్యార్థులు, పోస్ట్ మెట్రిక్ 1800 విద్యార్థులు చదువుకుంటున్నా రన్నారు. జిల్లావ్యాప్తంగా శిథిలావస్థకు చేరుకుంటున్న 9 ప్రభుత్వ హాస్టళ్లను గుర్తించామన్నారు. నాడు - నేడు మొదటి విడత నిధులతో ఈ వసతి గృహాలలో మెరుగైన వసతులు కల్పిస్తారన్నారు. ఇందులో భాగంగా ఈ హాస్టల్ ను పరిశీలిస్తున్నామన్నారు. ఈ ఏడాది 10 వ తరగతి విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం సంక్రాంతి వెళ్లిన వెంటనే 100 రోజుల విద్యా ప్రణాళిక నిర్వహిస్తామన్నారు. సంక్రాంతి సెలవులు ముగిసిన వెంటనే డివిజన్ లెవెల్ లో 100 రోజుల ఎడ్యుకేషన్ ప్లాన్ ప్రారంభిస్తామన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రొఫెషనల్ టీచర్ల ను నియమిస్తామన్నారు. పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సిబ్బంది కృషి చేస్తున్నా రన్నారు. కార్యక్రమంలో పెద్దాపురం డివిజన్ బీసీ సంక్షేమ అధికారి ఎన్ రాజేశ్వరి, వసతి గృహ సంక్షేమ అధికారి,బి శ్రీవల్లి పాల్గొన్నారు.

మహిళా పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించే పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ సూచించారు. జగన్నాధపురం ఎఫ్ఆర్‌యు కేంద్రంలో మహిళా పారిశుధ్య కార్మికులకు శుక్రవారం మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.5,6,7,8,11 డివిజన్లకు చెందిన 126 పంది మహిళా పారిశ ధ్య కార్మికులు శిబిరానికి విచ్చేసి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.42 మందికి ఈసీజీలు తీశారు. 15 మందికి ఆరోగ్య సమస్యలు ఉన్నట్టుగా గుర్తించారు. వైద్య శిబిరాన్ని సందర్శించిన కమిషనర్ మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో పారిశుధ్య కార్మికులు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటువంటి వైద్య శిబిరాలను మిగిలిన ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీ చరణ్, మాజీ డిప్యూటీ మేయర్ చోడిపల్లి సత్యప్రసాద్, ఎఫ్ ఆర్ యు వైద్యులు ఉన్నారు.

కార్టూ'నిజం'



అసలు కేసుల కంటే.. ధిక్కారణ కేసులే ఎక్కువున్నాయి.. సార్!!!

సంప్రదాయ క్రీడలకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువత పేకాట, కోడిపందాలు, అసాంఘిక కార్యక్రమాల వైపు వెళ్లకుండా క్రీడలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడపాలని అడిషనల్ పి శ్రీనివాస్, కూడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్ర కళా దీప్తి తెలిపారు. కాకినాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జగన్నాధపురం చర్చ్ స్క్వేర్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన సంప్రదాయ సంక్రాంతి క్రీడల కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాకినాడ డిఎస్‌పి పి మురళీ కృష్ణారెడ్డి, వన్ టౌన్ సిఐ వి.కృష్ణ ఎస్ఐలు క్రీడాకారులు మహిళలు యువత పాల్గొన్నారు. **కాకినాడ** రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో కాకినాడ ఆర్‌డిఒ బివి రమణ సాంప్రదాయ పండుగలు నేపథ్యంలో డివిజన్లో రెవెన్యూ, పోలీస్, పశుసంవర్ధక శాఖ, ఎక్సైజ్, స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఏ విధమైన కోడిపందాలు నిర్వహించరాదని అందుకు సంబంధించి ఏమైనా బరులు ఏర్పాటు చేస్తే వాటిని గుర్తించి తొలగించాలన్నారు. ఈ విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి హైకోర్టు ఉత్త ర్వులు పక్కాగా అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వాలంటీర్ల సహకారం తీసుకోవాలని, ఏవిధమైన అసాంఘిక జూద క్రీడలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. పాండిచ్చేరి సరిహద్దు ప్రాంతమైన యానాం నుండి అక్రమ మద్యం రవాణా కాకుండా నిరోధించాలన్నారు. డిఎస్‌పి మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయ పండుగల వేళ అసాంఘిక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ మన్నారు. రంగవల్లులు, క్రికెట్, ఎడ్ల పందాలు లాంటి సంప్రదాయ పండుగలు నిర్వహించు కోవాలని సూచించారు. సమావేశంలో రవాణా శాఖ అధికారి చిన్నారావు. తహశీల్దార్లు. పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్లు. అబ్కారీ పంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు. **కాజులూరు** సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కాకినాడ డి.ఎస్.పి మురళీ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం గొల్లపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో సాంప్రదాయ క్రీడలైన వాలీబాల్ పోటీలను కాకినాడ డి.ఎస్.పి మురళి కష్ణారెడ్డి ప్రారంభించారు. సందర్భంగా మురళీకష్ణ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సంక్రాంతి పోటీల పేరుతో కోడి పందాలను అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు వనము వెంకట సుబ్బారావు సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక మండల బీసీ సెల్ కన్వీనర్ గుబ్బల యేసు రాజు సహకార సంఘాల అధ్యక్షులు డాక్టర్ శ్రీ రామారెడ్డి గండి కిషోర్ కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ తులసీరామ్, హెచ్‌ఎం వెంకటలక్ష్మి వ్యాయామ ఉపాధ్యాయుడు సునీల్ కుమార్ సచివాలయ మహిళా పోలీసులు క్రీడాకారులు పాల్గొన్నారు. **గండేపల్లి** హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో గండేపల్లి హైస్కూల్లో విద్యార్థినులు ఎ.వెన్నెల ప్రథమం, బి. ప్రమీల, ద్వితీయం, కీర్తన తృతీయ స్థానాలు సాధించారు. కబడ్డీ పోటీల్లో విజేతలకు ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు బహుమతుల అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దొరబాబు, జడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు మండల వైసిపి అధ్యక్షులు కందుల చిట్టిబాబు మండల యువ నాయకులు జాస్తి వసంత్, బొర్రంపాలెం సర్పంచ్ పాకల సుబ్బారావు పాల్గొన్నారు.


గండేపల్లిలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల


ముగ్గులు తిలకిస్తున్న ఎఎస్‌పి శ్రీనివాస్, కుడా చైర్‌పర్సన్ చంద్రకళాదీప్తి

ఫ్యాప్టో జిల్లా చైర్మన్‌గా రవిచక్రవర్తి

ప్రజాశక్తి - కాకినాడ

ఫ్యాప్టో జిల్లా చైర్మన్‌గా తోటకూర రవిచక్రవర్తి ఎన్నికయ్యారు. గురువారం స్థానిక యుటిఎఫ్ హోమ్‌లో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ అధ్యక్షతన ఫ్యాప్టో సమావేశం జరిగింది. ప్రసాద్ మాట్లా డుతూ ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి నిర్బంధాలను ఉద్యమాలతోనే ఎదుర్కోవాలన్నారు. ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని పెంచి, తెలుగు మీడియం ను రద్దుచేసి మిగులు పోస్టులుగా చూపించి ప్రభుత్వం మోసం చేస్తుంద న్నారు. దీనివల్ల ప్రభుత్వ విద్య కుంటుపడుతుందన్నారు. సిపిఎస్ రద్దు హామీని నేటికీ నెరవేర్చలేదన్నారు. ఈ సమస్యలపై ఫ్యాప్టో వేదికగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఫ్యాప్టో జిల్లా చైర్మన్ టి.రవిచక్రవర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా కె.కాశీవిశ్వనాథ్, టి.వెంకటరావు, ఎన్.ఫిలిప్‌రాజు, కోశాధికారిగా బి.శరత్, సెక్రటరీగా ఎం.కూర్మారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా కెవివి.నాగేశ్వ రరావు, ఎం.శ్రీనివాస్, కెఎస్.సుబ్రహ్మణ్యం, వై.వెంకటరాజు, సిహెచ్.రవి, కొల్లి రమేష్, పివిడి.ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకరవర్మ, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.


చైర్మన్ రవిచక్రవర్తి

దవడ క్యాన్సర్‌కు అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండలం కోరంగి పంచాయతీ సీతారాంపురం మూర్తి నర్సింగ్ హోమ్‌లో దవడ క్యాన్సర్‌కు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. 50 సంవత్సరాల వయస్సు గల మహిళకు అమిలోబ్లాస్టమ్ అనే ఒకరకమైన దవడ క్యాన్సర్‌కు ఆపరేషన్ చేసి దవడతో పాటు క్యాన్సర్ కంతిని తొలగించారు. ఆ స్థానంలో టైటా నియం మెటల్ దవడను కృత్రి మంగా అమర్చి పేషెంట్‌కి ఎటువంటి ముఖ వైకల్యం లేకుండా విజయ వంతంగా శస్త్ర చికిత్స నిర్వహిం చారు. ఈ శస్త్ర చికిత్స నాలుగు గంటల పాటు జరిగింది. మూర్తి నర్సింగ్ హెూమ్ వైద్యులు మాక్సిల్లో ఫేసియల్ సర్జన్ ఎ.ఎన్. మూర్తి ఈ శస్త్ర చికిత్స చేశారు. తాళ్లరేవు, అమలాపురం ప్రాంతాల్లో ఇటువంటి శస్త్ర చికిత్స తొలిసారిగా నిర్వహించినట్లు మూర్తి తెలిపారు. ఈ శస్త్ర చికిత్సకు లక్షలాది రూపాయలు ఖర్చవుతుందని, మా ఆసుపత్రిలో అత్యంత తక్కువ చార్జీలతో నిర్వహించినట్లు తెలిపారు.సర్జరీ తరువాత పేషెంట్ చాలా క్షేమంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కాకినాడ అమత ఆసుపత్రి మత్తు వైద్యులు చిట్లా కిరణ్ కుమార్, అసిస్టెంట్ కిషన్, స్థానిక మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ పి.జగన్నాథ రావు (బాబీ), అక్షయ లాబరేటరీ రేడియోగ్రాఫర్ వెంకట్ పాల్గొన్నారు.


.కేన్సర్ శస్త్ర చికిత్స అనంతరం రోగితో వైద్యులు

వలస పక్షుల సంరక్షణపై రాష్ట్రస్థాయి వర్క్ షాప్

ప్రజాశక్తి - తాళ్ళరేవు

అంతర్జాతీయంగా భారతదేశానికి వస్తున్న వలస పక్షుల సంరక్షణకై డిప్యూటీ డైరెక్టర్ సత్య సెల్వం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ కోరంగి కాంప్లెక్స్‌లో బొంబే నేచురల్ హిస్టరీ సొసైటీ (బిఎన్‌హెచ్ఎస్) నిర్వహించారు. చిత్తడి నేలలకు ఇతర దేశాల నుంచి వస్తున్న వలస పక్షుల గణనలో భాగంగా పక్షుల వలస మార్గాలు, పక్షులు పర్యవేక్షించే పద్ధతులు, పక్షుల మరణాలు, వ్యాధి నివారణ వంటి అంశాలపై డిడి సత్య సెల్వం, సైంటిస్ట్ మహేష్ రాష్ట్రవ్యాప్త అటవీ సిబ్బందికి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వలస పక్షుల అధ్యయనం శిక్షణ కరదీపికను సిసిఎఫ్. ఎస్.శరవణన్, జిల్లా ఫారెస్ట్ అధికారి ఐకెవి రాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి ఐకెవి రాజు, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎస్. శర్వానంద్, ఐ.బి.సి.ఎన్. స్టేట్ కోఆర్డినేటర్ మత్యుంజయరావు, కోరంగి రేంజ్ ఆఫీసర్ వరప్రసాదరావు, బి ఎన్‌హెచ్ఎస్ సిబ్బంది శివకుమార్, రమేష్, స్థానిక అటవీశాఖ సిబ్బంది విష్ణు అప్పారావు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

బాస్కెట్ బాల్ రాష్ట్ర స్థాయి విజేత చిత్తూరు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రాష్ట్రస్థాయి శాప్ లీగ్ బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయి పేజ్ 2 ఛాంపియన్‌షిప్ పోటీలు కాకినాడ జిల్లా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్ర మొత్తం నుంచి 15 టీమ్ లు పురుషుల విభాగంలో, 6 టీములు మహిళా విభాగంలోని పోటీ పడగా పురుషుల విభాగంలో చిత్తూరు మొదటి స్థానం, ఏలూరు ద్వితీయ స్థానం, అనంతపురం తతీయ స్థానం సాధించగా, మహిళా విభాగంలో అనంతపురం మొదటి స్థానం, ద్వితీయ స్థానం రామచంద్రపురం, తతీయ స్థానం కాకినాడ జట్లు విజయం సాధిం చాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిఠాపురం ఎమ్మెల్యే పిండం దొరబాబు విజేతలైన క్రీడాకారులను అభినందించారు.కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ జి.చక్రవర్తి, ముఖ్య క్రీడాశిక్షకులు జగన్నాథ రెడ్డి, సత్య సాయి జిల్లా ముఖ్య క్రీడాశిక్షకులు టోర్నమెంట్ కన్వీనర్ సీనియర్ బాస్కెట్బాల్ శిక్షకులు ఉదయ భాస్కర్ సిహెచ్‌వి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని 22వ వార్డులో డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలని ప్రజలు మంత్రి వేణుకు విజ్ఞప్తిచేశారు. శుక్రవారం పట్టణం లో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్య క్రమం లో ఆయన పాల్గన్నారు. ప్రభుత్వం రూపొందించిన నవ రత్నాలు అమలు తీరును ఆయన వివరించారు. కార్య క్రమం లో పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ లు స్థానిక ప్రజా ప్రతినిధులు వార్డు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


గడప..గడపకూ.. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వేణు

రక్తహీనత నివారణపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

పిహెచ్‌సి పరిధిలో అంగర రాజమ్మ కాలనీ వద్ద శుక్రవారం రక్తహీనత నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ పిఎన్ఎస్‌డి.రత్నకుమారి, డాక్టర్ జె.అనూష ప్రియాంకలు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.హీమోలిటిక్ అనీమియా, హైపర్‌వోలేమియా తదితర లక్షణాలతో రక్తహీనత ను గుర్తించవచ్చని అన్నారు. 0-19 సంవత్సరాల కిశోర బాలికలకు, తల్లిదండ్రులకు, గర్భిణులు, బాలింతలకు అనీమియా వ్యాధిపై రక్తహీనతను తగ్గించటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారం తదితర అంచాల పై హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు వివరించారు. హెల్త్ సూపర్‌వైజర్ పి.సురేష్, హెల్త్ విజిటర్ మేరీ మనీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం బి. అర్జున్, వైద్య ఆరోగ్య సిబ్బంది మహిళా పోలీసులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, వెలుగు, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.


రక్తహీనతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

యానాం ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ...

ఎంఎల్ఎ గొల్లపల్లి నిరవధిక దీక్ష

- తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు...
- పలు సంఘాల నాయకులు, ప్రముఖుల సంఘీభావం

ప్రజాశక్తి - యానాం

ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శుక్రవారం ఆమరణ దీక్ష చేపట్టారు. ఉదయం స్థానిక బెజవాడ గార్డెన్స్ లోని తన కార్యాలయం నుంచి కార్యకర్తలు, అభిమానులతో కలిసి వెళ్లి స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయం వద్ద గల జెండా స్తంభం వద్ద ఆయన దీక్షకు దిగారు. ఎంఎల్ఎకు మద్దతుగా అనేకమంది కార్యకర్తలు, అభిమానులు, మహిళలు దీక్షలో పాల్గొన్నారు. పలు సంఘాల నాయకులు, పలువురు ప్రముఖులు, ఆయా సంఘాల నాయకులు శిబిరానికి వెళ్లి తమ సంఘీభావం తెలిపారు. ఈ మేరకు ఎంఎల్ఎ మాట్లాడుతూ రెండు నెలల క్రితం ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ పుదుచ్చేరి అసెంబ్లీ వద్ద ఆమరణ దీక్ష చేపట్టానని అయితే తాను నివేదించిన పలు డిమాండ్లను ముఖ్యమంత్రి రంగస్వామి నెల రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన మీదట దీక్ష విరమించానని తెలిపారు. అయితే రెండు నెలలు గడచినా ఒక్క డిమాండ్ కూడా పరిష్కరించలేదని, యానాం ప్రజల పట్ల తీవ్ర వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. నెరవేర్చగలిగే డిమాండ్లపై కూడా ముఖ్యమంత్రి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఏమనుకోవాలని ప్రశ్నించారు. గత రెండేళ్లు చాలా ఓర్పుతో ఉన్నానని అయినా ప్రభుత్వం యానాం సమస్యల పట్ల చాలా ఉదాశీనంగా ఉందని అందుకే అనివార్యంగా దీక్ష చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిం దన్నారు. తనను గెలిపించిన ప్రజలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు.


సమస్యల పరిష్కారం కోరుతూ దీక్ష చేస్తున్న ఎంఎల్ఎ అశోక్

యానాంలో తనకు కార్యాలయం కేటాయించిక పోయినా, ప్రొటోకాల్ నిబంధనలు అమలుచేయకపోయినా మాట్లాడలేదన్నారు. ప్రజల కనీస సమస్యలు పట్టించుకోకపోతే చూస్తూ ఊరుకునే వ్యక్తిని కాదన్నారు. యానాం బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి కూడా సాయం అందించని ముఖ్యమంత్రి ప్రజా ఉత్సవాలకు లక్షలు ఎలా మంజూరు చేశారని ప్రశ్నించారు. ప్రజల సమస్యల పరిష్కారంకై నిరంతరం పోరాటం చేస్తానని ఉద్ఘాటించారు. సమస్యల పరిష్కారం కోసం ఏ త్యాగానికైనా సిద్దంగా ఉన్నానని తెలిపారు. తాను పదవులు కోసం కాదని ప్రజల కోసమే ఆందోళన చేపట్టానన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు.నిరసన తెలిపే హక్కు తనకు ఉందని, ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో పండు సిద్దార్థ్ కుమార్, మాగాపు సుబ్బారావు, కాటంశెట్టి రామమూర్తి తదితర నాయకులు, యువకులు, అధిక సంఖ్యలో మహిళలు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. యానాంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - పిఠాపురం

సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ చార్జీలు ఎస్ఎఫ్ఐ నాయకులు ఎంఎల్ఎ పెండం దొరబాబుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు సిద్ధూ, శ్రీకాంత్ మాట్లాడుతూ గతంలో 2018లో ఇచ్చిన మెనూకి తగిన విధంగా మెస్ చార్జీలు ఇవ్వకపోవడం వల్ల నాణ్యత గల ఆహారం హాస్టల్ విద్యార్థులకు అందడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచాల న్నారు. పెండింగ్‌లో ఉన్న వాటిని తక్షణ విడుదల చేయాలని పెండింగ్ లేకుండా ప్రతినెల రాష్ట్ర ప్రభుత్వం వాటిని విడుదల చేయలన్నారు. అలాగే చదువుకుంటున్న ప్రతీ విద్యార్థికి అమ్మఒడి, విద్యాదీవెన వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ త్వరగా పనులు పూర్తి చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లోవరాజు, శ్రీరామ్, చిన్ని, ప్రసన్న ఉన్నారు.


ఎంఎల్ఎ దొరబాబుతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

23,24 తేదీల్లో సిసిసిపై గోవాలో వర్క్ షాప్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

స్మార్ట్ సిటీలలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ల పనితీరుపై ఈనెల 23 24 తేదీలలో గోవాలో వర్క్ షాప్ జరగనుందని కార్పొరేషన్ కమిషనర్ కె.రమేష్ తెలిపారు. ఈ అంశంపై స్మార్ట్ సిటీ ఎస్ఇ వెంకట్రావు, సంబంధిత అధికారులతో శుక్రవారం స్మార్ట్ సిటీ కార్యాలయంలో సమీక్షించారు. స్మార్ట్ సిటీ మిషన్ డైరెక్టర్ కూనల్ కుమార్ పర్యవేక్షణలో జరుగనున్న ఈ సదస్సులో దేశంలోని 20 స్మార్ట్ సిటీలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరు, ఇతర అంశాలపై సమీక్షి స్తారన్నారు. గోవా వర్క్‌షాప్‌పై ఇక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరుపై చర్చించారు.

వైసిపి పాలనలో అన్నింటా దోపిడీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వైసీపీ పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అన్ని విధాలుగా దోపిడీకి గురవుతున్నారని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ కొండబాబు విమర్శించారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 32 వ డివిజనలో పర్యటించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను స్థానిక ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రిక్కా లక్ష్మి, ఎం.డి జిలాని, నీలాపు విజయ్ కుమార్, తోట రెడ్డి, ఎం.ఎ సయ్యద్, ఎం.డీ. కరీముల్లా, పెరుమల్ల బలరాం, గొర్రెల గోపి, దారపు చిన్న, పొట్లూరి వీరబాబు, బక్షర్ పాల్గొన్నారు.

గడప గడపకూ..

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం పెద బ్రహ్మ దేవంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి ఇన్చార్జి దవులూరు దొరబాబు నిర్వ హించారు. ఇంటింటికి వెళ్లి నవరత్నాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివ రించి అవగాహన కల్పించారు.ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, గ్రామ సర్పంచి నీలపాల సత్య నారాయణ ఉన్నారు.

అనుమానాస్పద మృతి హత్య కేసుగా మార్పు

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలో అనుమానాస్పద మృతిగా నమోదు చేసిన కేసును పోస్టుమార్టం నివేదిక ఆధారంగా హత్య కేసుగా మార్చినట్లు పట్టణ పోలీసులు శుక్రవారం రాత్రి తెలిపారు. గత నెల 31న అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కొణిజాల సురేష్ హత్య గురయ్యాడు. అయితే సంఘటన స్థలంలో తగిన ఆధారాలు లభించని కారణంగా ముందుగా అనుమానాస్పద మృతిగా నమోదు చేశారు. శుక్రవారం పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కేసును హత్యకేసుగా మార్పు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు. దీనిపై రామచంద్రపురం డిఎస్‌పి, రూరల్ సిఐ పెద్దిరెడ్డి శివగణేష్, పట్టణ ఎస్ఐ ఎం.అశోక్ దర్యాప్తు చేపట్టారు. కేసు ఛేదించేందుకు రెండు బృందాలు ఏర్పాటుచేసి తగిన ఆధారాలకోసం ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు. సురేష్ ముమ్మాటికి హత్యే అని అతని కుటుంబ సభ్యులు ముందుగానే విచారణ సందర్భంగా పోలీసులకు తెలిపినట్లు సమాచారం.

సంధిపూడిలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - ఆలమూరు

సంధిపూడిలో శుక్రవారం అడపా జానకిరామయ్య ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించింది. వంట గ్యాస్ లీకై ఈ ప్రమాదం సంభ వించి నట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన యువకులు మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. మంటల్లో పలు విద్యుత్, గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తినష్టం సంభవించినట్లు బాధితులు తెలిపి వాపోతున్నారు.

సమతుల్య ఆహారంతో రక్తహీనత దూరం

ప్రజాశక్తి - తాళ్లరేవు

సమతుల్య ఆహారంతో రక్తహీనతను దూరం చేయవచ్చని హెల్త్ ఎడ్యుకేటర్ సీతా మహాలక్ష్మి అన్నారు. తాళ్ళరేవులో బాలింతలు, గర్భిణులకు రక్తహీనత నివారణపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఆకుకూరలు, పప్పులు, మాంసకృతులు ఉన్న ఆహారం తీసు కుంటే రక్తం వృద్ధి ఉంటుందన్నారు.. పంచాయతీ కార్యదర్శి శంకరనారాయణ, ఏఎన్ఎం రోజా, ఆశ వర్కర్లు, యానిమేటర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ఒరిజినల్ సర్టిఫికేట్స్ పడిపోయినవి

నేను అనగా కట్టమూరి ఛాయా నాగ వెంకట సావిత్రి సాయి శివాని, తండ్రి: మురళీకృష్ణ అను నా ఒరిజినల్ డిగ్రీ, కన్సాలిడేటెడ్ మార్క్ల మెమో, ప్రొవిజనల్ సర్టిఫికేట్స్, ఇంజనీరింగ్ ఫైనలియర్, సెకండ్ సెమిస్టర్ మార్క్ లిస్ట్‌లతో పాటు నకలుతో అమలాపురంలోని మా ఇంటి వద్ద నుండి గడియార స్తంభం వద్ద జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళుతుండగా మార్గం మధ్యలో నా సర్టిఫికేట్స్ పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది చిరునామాకు అందించగలరు.

కట్టమూరి ఛాయా నాగ వెంకట సావిత్రి సాయి శివాని
D/o. మురళీకృష్ణ, D.No. 5-2-14/B,
రామకృష్ణ వీధి, అమలాపురం,
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

గృహపట్టా పత్రం పడిపోయినది

కాకినాడ జిల్లా, తొండంగి మండలం, ఎ.వి.నగరం గ్రామానికి చెందిన షేక్ యసమ్మ, భర్త: గంగారావు, ఎ.వి.నగరం నుండి కత్తిపూడి ఆటోలో ప్రయాణిస్తుండగా మార్గం మధ్యలో జగనన్న హక్కు పత్రం పడిపోయినది. నా యొక్క పట్టా ఓ.టి.ఎస్.రసీదు నెం. 201142683375579 పై నెంబరు గల పట్టా పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

షేక్ యసమ్మ
భర్త: గంగారావు, ఎ.వి.నగరం,
తొండంగి మండలం, కాకినాడ జిల్లా.
సెల్: 99480 51184

పాస్‌పోర్టు పడిపోయినది

సామర్లకోట మండలం, చంద్రపాలెం గ్రామానికి చెందిన జొన్నకూటి దివ్య స్వరూప, W/o. రమేష్ కు చెందిన పాస్‌పోర్టు నెంబర్ **L3605880** చెందినది ది. 02-01-2023వ తేదీన సామర్లకోట జయలక్ష్మి టాకీస్ దగ్గర మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ అడ్రస్‌కు తెలియజేయగలరు.

జొన్నకూటి దివ్య స్వరూప
W/o. రమేష్, డో.నెం. 1-167,
చంద్రపాలెం, సామర్లకోట మండలం
సెల్: 9550984818

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం, గుమ్మరేగుల గ్రామ కాపురస్తులు సవరపు ఆమోసు, తండ్రి: రామస్వామి అనే మా తండ్రి గారికి చెందిన దస్తావేజులు మాగ్రామం గుమ్మరేగుల నుండి కొట్టం వెళ్తుండగా మార్గం మధ్యలో దస్తావేజులు పడిపోయినవి. సర్వే నెం. 64కు చెందిన దస్తావేజు నెం. 761/27-03-1985. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.

సవరపు సామ్యేలు
భర్త: ఆమోసు, గుమ్మరేగుల,
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా.
సెల్: 84980 27173

పాస్‌పోర్టు పడిపోయినది

కాకినాడ జిల్లా, యు.కొత్తపల్లి మండలం, కొత్తపల్లికి చెందిన సోమల కరుణా అను నేను నా ఇంటి దగ్గర నుండి సెంటరుకి జిరాక్సు నిమిత్తం వెళ్తున్న క్రమంలో నా యొక్క పాస్‌పోర్టు మార్గం మధ్యలో పడిపోయనది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకి తెలియజేయగలరు.

సోమల కరుణ
భర్త: సోమల గంగరాజు, డో.నెం.4-90,
యు.కొత్తపల్లి, కాకినాడ జిల్లా.
సెల్: 83175 41491

మహారాజశ్రీ రాజోలు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P No. 6/2020
A.A.C.F. No. 254/2014

Between:
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున మేనేజర్, అమలాపురం **-డి. హెచ్. ఆర్.**

మరియు

1. దొమ్మేటి సోమరాజు, తండ్రి: వెంకన్న, హిందువు, 47 సం॥లు, శ్రీ లక్ష్మీపావని ట్రావెల్స్, నరసింహ ప్యూరిఫైడ్ వాటర్, మెయిన్‌రోడ్, పొదలాడ, రాజోలు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2. కలిదిండి వెంకట రామ సుబ్రహ్మణ్యవర్మ, తండ్రి: సూర్యనారాయణరాజు, లక్ష్మి శ్రీ గణపతి మోటార్స్, మెరిరోడ్, గాంధీనగర్, వి.వి.మెరక, నివాసం: వంటిరాజు విల్లాస్, మల్కిపురం (పోస్ట్ & మండలం), డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
3. కాండ్రేగుల రాము, తండ్రి: మాధవరావు, హిందువు, 43 సం॥లు, ప్రొప్రయిటర్: శ్రీనివాసా సామిల్లు, తాటిపాక, నివాసం: డోరు నెం. 1-186, దొరాగారి తోట, రాజోలు (పోస్ట్ & మండలం), డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. **-జె.డి.ఆర్స్**

పై నెంబరు అమలు గ్రంథములో 1 to 3 జె.డి.ఆర్స్‌కు ఆర్డరు 21, రూలు 22 నోటీసులు పేపరు ప్రకటన ద్వారా అమలుకుగాను **ది. 18-01-2023వ తేదీకి** వాయిదా అయివున్నది. కనుక 1, 2, 3 జె.డి.ఆర్‌లు వాయిదా నాడు **ఉదయం 10.30 ని॥లకు** లగాయితు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల 1, 2, 3 జె.డి.ఆర్‌ల పరోక్షమున తీర్మానించబడును.

మైలవరపు రవిరామ్
అమలాపురం — డి. హెచ్.ఆర్ తరపు అడ్వకేట్
04-01-2023 — రాజోలు

ప్రకటన
మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపాల్ జూనియర్ సివిలుజడ్జి వారి కోర్టులో
O.S. No. 244/2022

Between:
వాది: కొత్త శ్రీనివాసరావు
ప్రతివాదు:
మాచవరపు వీరవెంకట సత్యన్నారాయణ వగైరాలు
D-1: మాచవరపు వీరవెంకట సత్యన్నారాయణ, S/o. ధర్మారావు, డో.నెం. 1-70, చివటం, ఉండ్రాజవరం మండలం, ప॥గో॥జిల్లా, TJCJC.
D-2: మాచవరపు రాంబాబు, S/o. వీర వెంకట సత్యన్నారాయణ, డో.నెం. 1-70, చివటం, ఉండ్రాజవరం మండలం.
D-3: మాచవరపు భవాని, D/o. వీర వెంకట సత్యన్నారాయణ, డో.నెం. 1-70, చివటం, ఉండ్రాజవరం మండలం, TJCJC.

మీలో 1వ వారికి భార్యగారునూ, 2, 3 వార్లకు తల్లిగారునూ అయిన మాచవరపు వెంకటరమణ గారు వాదికి చెల్లించవలసిన ది. 12-10-2019 ప్రాంశరీ నోటు బాకీ రికవరీ నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా నందు మరియు బాకీకి హామీగా సెక్యూరిటీ ఇప్పించమని దాఖలు చేసిన IA 488/22 పిటీషను నందు మీకు ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపించినా అమలు జరగని కారణముగా Substitute of Service నిమిత్తము అమలు జరుగు నిమిత్తము **ది. 18-1-2023 సం॥రం తేదీనకు వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(By Order)

మానుకొండ టోనీ
వాది (పిటీషనరు) తరపు న్యాయవాది, తణుకు

పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు : డిఆర్ఓ

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జిల్లాలో ఈ నెల 8వ తేదీ ఆదివారం ఏడు కేంద్రాల్లో జరగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు లైజనింగ్, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు సమన్వయంతో పని చేయా లని డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వివేకానంద హాల్‌లో డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డి ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ కె.శ్రీనివాస రావు, అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాసరావుతో కలిసి గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ట్రెజరీ భవంతిలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూం నుంచి ప్రశ్నపత్రాలు, ఓఎంఆర్ షీట్లను సూరంపాలెంలోని ఆదిత్య విద్యా సంస్థల ప్రాంగణంలోని పరీక్షా కేంద్రాలకు చేర్చిన దగ్గరి నుంచి చివరి వరకు ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. మొత్తం 4,782 అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. అదే విధంగా పరీక్ష కేంద్రాల వద్ద ప్రాథమిక చికిత్స అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని డీఎంహెచ్‌వోకు సూచించారు. అభ్యర్థులు గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రం, క్లోక్‌రూం, పరీక్ష రాసేందుకు కేటాయించిన గది తదితర వివరాలు స్పష్టంగా తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పటిష్ట భద్రతకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమీపంలో నెట్ సెంటర్లు, జెరాక్సు కేంద్రాలను మూసివేయించాలని అధికారులకు సూచించారు. గర్భిణులు, వికలాంగులకు గ్రౌండ్ ఫ్లోర్లో పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పరీక్ష రెండు సెషన్లలో ఉదయం, మధ్యాహ్నం జరగనున్న నేపథ్యంలో విద్యా సంస్థల ప్రాంగణంలోనే క్యాంటిన్లలో నామమాత్రపు ధరకు మధ్యాహ్న భోజనం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డిఆర్ఓ వివరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్, పశు సంవర్ధక అధికారి డా. సూర్యప్రకాష్, సాంఘిక సంక్షేమ అధికారి జె.రంగలక్ష్మీదేవి, డీపీవో ఆర్.విక్టర్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, మెప్మా పీడీ బి.ప్రియంవద, డీఎంహెచ్‌వో డా. ఎం.శాంతిప్రభ, చీఫ్ సూపరింటెండెంట్లు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు సంబంధించి జిల్లా పరిశీలకులుగా వచ్చిన ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ కె.శ్రీనివాసరావు పరీక్షను ప్రశాంత వాతావరణంలో సాఫీగా నిర్వహించేందుకు లైజనింగ్, చీఫ్ సూపరింటెండెంట్లకు మార్గ నిర్దేశనం చేశారు. అదే విధంగా అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.

అవకతవకలపై విచారణ జరపండి

ప్రజాశక్తి - పెద్దాపురం

కట్టమూరు గ్రామపంచాయతీలో జరిగిన అవకతవకలపై అధికారులు విచా౯ణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు రంగనాథం శ్రీనివాసరావు గ్రామ సభలో అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం అధ్యక్షతన జరిగిన గ్రామసభలో శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ తీర్మానం లేకుండా, సర్పంచ్‌కు తెలియ చేయకుండానే ఒక పరిశ్రమ పన్నును రూ.89 వేల నుండి రూ.3,900 లకు మార్చారన్నారు. అలాగే రూ.10 వేలు ఉన్న ఇంటి పన్నును రూ.3 వేలకు మార్చారన్నారు. పన్నుల రూపంలో వసూలు చేసిన సొమ్మును సొంతానికి వాడుకుంటున్నా రన్నారు. ఈ అవకతవకలన్నింటిపై విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ప్రకటించారు. దీనిపై ఇన్‌ఛార్జ్ పంచాయతీ కార్యదర్శి పద్మరాజు మాట్లాడుతూ గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి హయాంలో జరిగిన ఈ సంఘటనలపై ఆయనను పిలిపించి వివరాలు తెలుసుకుంటానన్నారు. ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ బండారు వీరబాబు, జిల్లా అగ్రికల్చర్ కమిటీ సభ్యులు ఏలేటి అనంతలక్ష్మి, నల్లల గోవిందు, బిక్కిన సూర్యకుమారి, సిద్ధాంతపు ప్రసాద్, పెంటా విజయ్ కుమార్, డి భూషణం, సిహెచ్ వెంకన్న బాబు, మాదిరెడ్డి దత్తు,జ్యోతుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటి డాక్యుమెంటు పట్టా పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్, సాంబమూర్తి నగర్, జ్యోతుల కాలనీ, డో.నెం. 16-33-51రు కాపురస్తులు మురదల జ్యోతి స్వామి గారి భార్య **మురదల దేవి** గారు యావన్మందికీ తెలిజేయునది ఏమనగా.., నా ఆస్తికి సంబంధించిన అనగా ది. 26-10-2022వ తేదీన నేను మా ఇంటి వద్ద నుండి జ్యోతుల కాలనీలో గల సాంబమూర్తి నగర్‌లో ఇల్లు మారుతుండగా నా ఇంటి డాక్యుమెంటు పట్టా మరియు దానికి సంబంధించిన కాగితములు పడిపోయినవి.

పట్టా వివరములు: నవరత్నాల దరఖాస్తు నెం. EGD00287389, రెవెన్యూ సర్వే నెం. 387/ఎ1, 430 చ॥అ॥ విస్తీర్ణం గల పట్టా కాకినాడ అర్బన పర్లోవ పేట, బ్లాక్ నెం. సి36, ప్లాట్ నెం. ఎస్7, ఆంధ్రప్రదేశ్ టౌన్షిప్ వారి ఇచ్చుపట్టా పోయినది. కావున ఎవరికైనా దొరికన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

మురదల దేవి
భర్త: జ్యోతి స్వామి, డో.నెం.16-33-51,
జ్యోతుల కాలనీ, సాంబమూర్తి నగర్,
కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా.
సెల్: 95537 88768

మహారాజశ్రీ 2వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. 357/2022, O.S. 318/2015

Between:
Katta Ramakrishna ...*Plaintiff/ Petitioner*
AND
4) Smt. Dunga Venkata Ramana, W/o. Suryanarayana, aged 46, R/o. D.No. 9-86, Near Water Tank, Dwarapudi, E.G.Dist.,
5) Smt. Pilli Adi Lakshmi, W/o. Krishna, aged 45, R/o. D.No. 32-10-15, Meraka Veedhi, Rajahmundry, E.G.Dist.,

నోటీసు

పై నెంబరు పిటీషన్లులో 4 మరియు 5 రెస్పాండెంట్సు అయిన మీకు పై కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై నెంబరు పిటీషన్లు నోటీసు నిమిత్తం **ది. 19-1-2023వ తేదీకి** వాయిదా అయి వున్నది. కావున మీరు ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి ఆక్షేపణలు తెలియపర్చుకోని ఎడల పరోక్షము నందు తీర్మానించెదరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

G.S.S.MURALI MOHAN
G.V.RAMALAKSHMI
Advocates
Rajahmundry — Rajahmundry
30-12-22 — Cell: 9397909167

మహారాజశ్రీ 2వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. 358/2022, O.S. 318/2015

Between:
Katta Ramakrishna ...*Plaintiff/ Petitioner*
AND
4) Smt. Dunga Venkata Ramana, W/o. Suryanarayana, aged 46, R/o. D.No. 9-86, Near Water Tank, Dwarapudi, E.G.Dist.,
5) Smt. Pilli Adi Lakshmi, W/o. Krishna, aged 45, R/o. D.No. 32-10-15, Meraka Veedhi, Rajahmundry, E.G.Dist.,

నోటీసు

పై నెంబరు పిటీషన్లులో 4 మరియు 5 రెస్పాండెంట్సు అయిన మీకు పై కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై నెంబరు పిటీషన్లు నోటీసు నిమిత్తం **ది. 19-1-2023వ తేదీకి** వాయిదా అయి వున్నది. కావున మీరు ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి ఆక్షేపణలు తెలియపర్చుకోని ఎడల పరోక్షము నందు తీర్మానించెదరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

G.S.S.MURALI MOHAN
G.V.RAMALAKSHMI
Advocates
Rajahmundry — Rajahmundry
30-12-22 — Cell: 9397909167

మహారాజశ్రీ 2వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. 356/2022, O.S. 318/2015

Between:
Katta Ramakrishna ...*Plaintiff/ Petitioner*
AND
4) Smt. Dunga Venkata Ramana, W/o. Suryanarayana, aged 46, R/o. D.No. 9-86, Near Water Tank, Dwarapudi, E.G.Dist.,
5) Smt. Pilli Adi Lakshmi, W/o. Krishna, aged 45, R/o. D.No. 32-10-15, Meraka Veedhi, Rajahmundry, E.G.Dist.,

నోటీసు

పై నెంబరు పిటీషన్లులో 4 మరియు 5 రెస్పాండెంట్సు అయిన మీకు పై కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై నెంబరు పిటీషన్లు నోటీసు నిమిత్తం **ది. 19-1-2023వ తేదీకి** వాయిదా అయి వున్నది. కావున మీరు ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి ఆక్షేపణలు తెలియపర్చుకోని ఎడల పరోక్షము నందు తీర్మానించెదరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

G.S.S.MURALI MOHAN
G.V.RAMALAKSHMI
Advocates
Rajahmundry — Rajahmundry
30-12-22 — Cell: 9397909167

In The Court Of The Senior Civil Judge : Pithapuram
O.S.No. 36/2021

Between:
Nekkanti Prabhakar @ Prabhakararao ...*Plaintiff*
AND
Narise Peddaraju and Others ...*Defendants*

TO:
D-6: Gunnabattula Baby @ Kondamma, W/o. Srinivas, D/o. Late Narise Paddaraju, House Wife, R/o. Pydikonda (V), Thondangi (M), E.G.Dist.
D-9: Annamneedi Krishna, W/o. Murali, D/o. Late Narise Paddaraju, House Wife, Private Employee, R/o. Pydikonda (V), Thondangi (M), E.G.Dist.

పై నెంబరు దావాలో 6వ మరియు 9వ ప్రతివాద్దు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.24-01-2023 తేదీకి వాయిదా వేసినారు. కావున మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎం.జవహర్ ఆలీ, అడ్వకేట్,
కాకినాడ. సెల్: 98483 07906

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఎం.వి.ఓ.పి. నం. 44/2022

మధ్య:
కొడమంచిలి శ్రీనివాసరావు **-పిటిషనర్**
మరియు
1. చిర్రా రమేష్
2. కొవ్వూరి వెంకట రామరెడ్డి, తండ్రి: అప్పారెడ్డి, వయస్సు 55 సం॥లు, హిందూ, వ్యాపారం, కులం రెడ్డి, నేరం చేసిన వాహన యజమాని, డోర్ నెంబర్ 1-18/1, కోళ్లఫారం, సూర్రెడ్డి గారి బిల్డింగ్ వద్ద, రావులపాలెం విలేజ్ అండ్ మండలం, కోనసీమ జిల్లా, ఏ.పి. జె.సి.జె. కొత్తపేట.
3. ది ఛైర్మన్/ మేనేజింగ్ డైరెక్టర్/ ఆథరైజ్ సిగ్నేచరి, మాగ్మా హెచ్ డిఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, కోల్‌కతా, పశ్చిమ బెంగాల్.
-రెస్పాండెంట్లు

ప్రకటన (వాయిదా 8-2-2023)

పైన తెలిపిన పిటిషన్‌లో సదరు పిటీషనర్ వారి కుమారుడు ఇందలి 2వ రెస్పాండెంట్ వాహనము వల్ల జరిగిన ప్రమాదములో చనిపోవటము వల్ల నష్ట పరిహారము కోరుతూ మొదటి రెస్పాండెంటు యాక్సిడెంట్ చేసిన డ్రైవర్ అవ్వటము వల్లను, రెండవ రెస్పాండెంటు యాక్సిడెంట్ చేసిన వాహనము యజమాని అవ్వటము వల్లను, మూడవ, నాల్గవ రెస్పాండెంట్లు యాక్సిడెంట్ చేసిన వాహనము యొక్క ఇన్సూరెన్సు కంపెనీలు అవ్వటము వల్ల పైన తెలిపిన రెస్పాండెంట్లు అందరిపైన పైన తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసినారు. పై పిటిషన్ నందు 2వ రెస్పాండెంట్ పై కోర్టు వారు పంపిన నోటీసులు కావాలనే తీసుకోనందున పై కోర్టు వారు మీకు ఈ పత్రిక ద్వారా నోటీసు ఆర్డర్ చేసినారు. వాయిదా **08-02-2023.** ఈ వాయిదా రోజున మీరు పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీక ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల సదరు అభ్యంతరములను శ్రీయుత కోర్టు వారికి తెలియచేసుకోవలయును. లేనియెడల సదరు పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఆర్డర్ ప్రకారము)

పరిమి వీరవెంకట సత్య ఉదయ నరసింహారావు
పిటిషనరు తరపు న్యాయవాది
వెలిచేరు గ్రామం, ఆత్రేయపురం మండలం
అమలాపురం — సెల్: 9866676486